# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## (UGC - AUTONOMOUS)

## Report on

### World Thrift day

### Organized by MITS School of Business

### &

### Department of EEE on 30 Oct 2017






**Submitted by: Dr K V V Raaju – NSS Programme Officer, MITS**


The **World Savings Day** was established on October 31, 1924, during the 1st **International Savings Bank Congress** (World Society of Savings Banks) in Milano, Italy. The Italian Professor Filippo Ravizza declared this day the "International Saving Day" on the last day of the congress. In the resolutions of the Thrift Congress, it was decided that 'World Thrift Day' should be a day devoted to the promotion of savings all over the World. In their efforts to promote thrift, the savings banks also worked with the support of the schools, the clergy, as well as cultural, sports, professional, and women's associations.

All the students of MBA & EEE assembled at Mechanical seminar hall at 2.30 pm. M.Sravani I year MBA invited the guest onto the stage. Ch. Ramprasada Rao- Dean IIIC, Mr.Surya Sudheer, Assistant Manager - State Bank of India, and Mr. Devandra, Assistant Manager - Indian Bank were the dignitaries invited.

Dr. Ch.Rama Prasada Rao addressed the gathering and said ***'1 rupee saved is nothing but 1 rupee earned'***. He also explained about the savings, and investments in share market.

Mr. Suresh in his message to the students explained that every drop of water becomes an ocean, same way every small savings become big money. He also explained about the different schemes available with State Bank of India and their interest rates.

Mr. Devendra, while addressing the gathering told, "Villages will develop with small savings. Even in crucial periods, the savings help a lot." He advised to encourage the saving habits in villagers. He explained about the schemes available with Indian Bank.

Finally, Dr. Pradeep kumar, Head of the department of MBA joined the program and explained about the mutual funds, investments, gold funds and all the investment avenues. He expressed, "Investment in gold always attracts the woman in India. It is also a wise investment, now a days." The program became grand success with eminent peope from banking and MBA department.

## Paper Clips:



**ఆదా చేస్తే ఆర్జించినట్లే..**

కురబలకోట: ఎంత డబ్బును ఆదా చేస్తే అంత ఆర్జించినట్లేనని ఇండియన్ బ్యాంక్ కురబలకోట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ కె. దేవేంద్ర అన్నారు. సోమవారం పొదుపు దినోత్సవ సందర్భంగా అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఖర్చు చేస్తూ పోతే ఎంతైనా చాలదన్నారు. అదే పొదుపు చేస్తే ఆపద అక్కర సమయాల్లో ఆదుకుంటుందన్నారు. వంద రూపాయలు పొదుపు చేస్తే అంత ఆర్జించినట్లేనన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న దేవేంద్ర

సాక్షి Tue, 31 October 2017
epaper.sakshi.com//c/23316424



**భవిష్యత్‌కు భద్రత పొదుపు : బ్యాంక్ మేనేజర్**

విశాలాంధ్ర- కురబలకోట : భవిష్యత్‌కు భద్రత పొదుపు అని కురబలకోట ఇండియన్‌బ్యాంక్ మేనేజర్ దేవేంద్ర అన్నారు. సోమవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పొదుపు దినోత్సవంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదర్భంగా మేనేజర్ దేవేంద్ర మాటాడుతూ మన దేశంలో పొదుపు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 30వతేదీన జరుపుకుంటామన్నారు. వ్యక్తికి, సమాజానికి, దేశానికి ఆర్థిక భద్రత దృశ్యా పొదుపును ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కూడా తమ వద్ద ఉన్న డబ్బును పొదుపు కోసం బ్యాంకులో భద్ర పరచాలన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ డిజిటల్ లావాదేవీలను చిన్నస్థాయి నుండి పెద్దస్థాయికి తీసుకెళ్ళడంలో ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. మనం కూడా ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ లావాదేవీలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బ్యాంకు లోను, ఆర్థిక భద్రత అనేది ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలోనూ, రికరింగ్ డిపాజిట్‌లోనూ మ్యూచువల్ ఫండ్ మొదలైన ఎన్నో ఉన్నాయన్నారు. ఏదైనా ఒక పద్ధతిని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి విద్యార్థి దశ చాలా ముఖ్యమన్నారు. వీటిపైన ప్రతి ఒక్కరూ అవగా హన కల్గియుండాలన్నారు. ప్రతి మనిషికి ఆర్థిక సంక్షో భం నుండి ఇవి భయటపడేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సుధీర్, సురేష్, డీన్ ఐఐసి డాక్టర్ రాంప్రసాద్‌రావు, విభాగాదిపతి ప్రదీప్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రాజు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

# విద్యార్థి దశ నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలి




పొదుపు గురించి విద్యార్థులకు తెలుపుతున్న దేవేంద్ర

**కురబలకోట అక్టోబర్ 30 (కెఎన్ఎన్)** విద్యార్థి దశ నుండీనే పొదుపు అలవాటు చేసుకోవాలని ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ దేవేంద్ర అన్నారు. అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్ర విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ మన దేశంలో పొదుపు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 30న జరుపుకొంటున్నామని అన్నారు. విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకోవాలని అన్నారు. పోదుపు చేసిన ధనం క్లిష్టపరిస్థితి, కష్టం వచ్చినప్పుడు తప్పక ఆదుకొంటుందని అన్నారు. ఇప్పుడు ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా సులభ ంగా డబ్బు బదిలీ చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు బ్యాంకు లావాదేవీలను గురించి తెలుసుకోవాలని, పోదుపు బ్యాంకులలో చేసుకొంటే చాలా సురక్షితమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సురేష్, డీన్ ఐఐసి డాక్టర్ రాంప్రసాద్ రావ్, విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజు, రాఘరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 31 October 2017
epaper.prabhanews.com//c/23316397

# ప్రతీ రూపాయిని పొదుపు చేయాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** ప్రతీ రూపాయిని పొదుపుగా ఖర్చు చేయాలని ఇండియన్ బ్యాంకు సహాయ మేనేజర్ దేవేంద్ర స్పష్టం చేశారు. ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకుని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంజినీరింగ్, ఎంబీఏ విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే పొదుపు చేయడం అలవరచుకోవాలన్నారు. సొమ్ము భద్రతకు బ్యాంకులు భరోసాగా ఉంటాయని నేడు దాచే ప్రతీ రూపాయి రేపు అత్యవసర సమయాల్లో ఉపయోగపడుతోందని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సురేష్, సూర్యసుధీర్, ఐఐసీ డీన్ డాక్టర్ రాంప్రసాదరావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ రాజు, డాక్టర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇండియన్ బ్యాంకు సహాయ మేనేజర్ దేవేంద్ర



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# ప్రపంచ పొదుపు దినోత్సవంపై అవగాహన

**ప్రజాశక్తి-కురబలకోట:** అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచ పొదుపు దినోత్సవంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దేవేంద్ర హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో పొదుపు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 30వతేదీన జరుపుకుంటామన్నారు. వ్యక్తికి, సమాజానికి, దేశానికి ఆర్థిక భద్రత దృశ్యా పొదుపును ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి తమ వద్ద ఉన్న డబ్బును పొదుపు చేసుకొని బ్యాంకులో భద్రపరచాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ లావాదేవీలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు లోను, ఆర్థిక భద్రత అనేది ఫిక్స్ డిపాజిట్ రూపంలోనూ, రికరింగ్ డిపాజిట్‌లోనూ మ్యాచువల్ ఫండ్ మొదలైనవి ఎన్నో ఉన్నాయన్నారు. సకాలంలో వీటిని వినియోగించి మీ వద్ద ఉన్న డబ్బులను బ్యాంకుల ద్వారా భద్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సుధీర్, సురేష్, డీన్ ఐఐసి డాక్టర్ రాంప్రసాద్‌రావు, విభాగాధిపతి ప్రదీప్‌కుమార్, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ రాజు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

Tue, 31 October 2017
epaper.prajasakti.com//c/2331